తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | సోమవారం
22 సెప్టెంబర్ 2025



Follow :

# జిల్లా ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21(జనంసాక్షి) :** పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ స్త్రీ శక్తిని ప్రతిబింబించే పండుగగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. బతుకమ్మలు నిమ్మజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లాలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో బతుకమ్మ పండుగను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు.

# దసరాకు ఊరెళ్తున్నారా.. జరభద్రం

## అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై కే హిమబిందు





**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** కొత్తవారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలి కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరందసరా పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు పోలీసులు అన్ని చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రివేళల్లో వీధుల్లో ముమ్మరంగా గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి.దసరాకి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదాఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి. ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకొని, వాచ్ మెన్ లేదా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సిసి కెమెరాలను ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి.అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100డయల్ లేదా వనపర్తి పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 6303923200కులేదా పోలీసు అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తేచోరీలనునియంత్రించవచ్చని సంతోషకరమైన పండుగనుముందస్తూ జాగ్రతలతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా వాహన ప్రయాణాలు చేస్తారు. కాబట్టి జాగ్రతలు పాటించాలని మరియు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రతగా వాహనాలను నడుపుతూ ప్రశాంతంగా, క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకొని సంతోషంగా పండుగను జరుపుకోవాలని శ్రీరంగాపూర్ ఎస్సై కే హేమ బిందు మండల ప్రజలకును కోరారు.

# నేటి నుంచే అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు

- శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ చాముండేశ్వరి ఆలయం
- సర్వాంగ సుంధరంగా ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- శరన్నవరాత్రుల్లో ఒకే అవతారంలో అమ్మవారి దర్శనం
- భక్తుల కొంగుబంగారంగా కొలువైన శ్రీ చాముండేశ్వరి తల్లి
- తరలి రానున్న భక్తుల కోసం సర్వం సిద్ధం చేసిన ఆలయ సిబ్బంది

**చిలప్‌చేడ్, 21సెప్టెంబర్ (జనంసాక్షి) :** కోరికలు తీర్చి భక్తుల కొంగుబంగారంగా కొలువైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. చిలప్ చేడ్ మండల పరిధిలోని చిట్కుల్ గ్రామ శివారులో గల మంజీరా నది తీరాన పచ్చటి పొలాల మధ్యన వెలసిన శ్రీ చాముండేశ్వరి మాత ఆలయం దక్షిణ భారతదేశంలో రెండవ అతిపెద్ద ఆలయంగా ప్రసిద్ధి చెందినది. ఈ ఆలయం నిత్యం భక్తులతో కిటకిటలాడుతుంది. ఆలయంలో చాముండేశ్వరి అమ్మ వారు తొమ్మిది అడుగుల ఎత్తు, పద్దెనిమిది చేతుల్లో ఆయుధాలు జ్వాల కిరీటం ధరించి అమ్మవారు శక్తి స్వరూపిణిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఎత్తైన గోపురం, విశాలమైన మండపం, మంజీరాలో స్నానం చేసి తడి బట్టలతో ఆలయం చుట్టూ పదకొండు ప్రదక్షణలు చేస్తే అనుకున్నవి నెరవేరుతాయని, అమ్మవారి అనుగ్రహం కూడా లభిస్తుందని ఇక్కడ భక్తుల ప్రగాఢ నమ్మకం. శ్రీచాముండేశ్వరి అమ్మవారికి ఎదురుగా బ్రహ్మి, కాళీ, వైష్ణవి మరో మూడు విగ్రహాలను ఏర్పాటు చేశారు. ప్రతి యేటా ఆలయంలో అమ్మవారి శరనవరాత్రోత్సవాలు వైభవంగా జరపడం ఆనవాయితీగా వస్తుంది.దానిలో భాగంగానే ఈ నెల 15తేదీ ఆదివారం నుండి 22వ తేదీ ఆదివారం వరకు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా పూజ మహా నివేదన, హారతి తీర్థ ప్రసాద వినియోగాలు ఘనంగా జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఇక్కడ ప్రత్యేకత ఏమిటంటే ఉత్సవాలు జరుగుతున్న తొమ్మిది రోజులు అమ్మవారు ఒకే అవతారంలో పూజలు అందుకోవడం జరుగుతుందని పురోహితులు తెలిపారు.

**అమ్మవారికి నైవేద్యంగా ప్రీతికరమైన పెరుగన్నం**

గర్భగుడిలో అమ్మవారి విగ్రహానికి ఒకవైపు మహిషాసురుడు, మరోవైపు సింహం బొమ్మలు ఉంటాయి. అమ్మవారికి కుంకుమతో అర్చన



జరిపించి,ఒడి బియ్యం పోసి, కొబ్బరికాయ ముడుపులు కడతారు. ఇలా చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. అమ్మవారికి నైవేద్యంగా పెరుగన్నం సమర్పిస్తారు. అ వ ౦ ్మ వా రి దర్శనం చేసుకోవడానికి రోడ్డు మార్గం.. ఆలయానికి వచ్చే భక్తులు మహారాష్ట్ర, కర్ణాటక, నుండి వచ్చే భక్తులు నేషనల్ హైవే 161 మీదుగా, జహీరాబాద్, సంగారెడ్డి భక్తులు జోగిపేట మీదుగా గజ్వేల్, తూప్రాన్, హైదరాబాద్ భక్తులు నర్సాపూర్ మీదుగా శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయానికి చేరుకోవచ్చు. మెదక్ వైపు నుంచి జోగిపేట వైపుకు వెళ్లే మార్గం ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు..

**అమ్మవారి సేవలో భక్తులకు నిత్యాన్నదానం**

తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇక్కడకు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఇక్కడ ఉన్న సత్రాలల్లో మధ్యాహ్న సమయంలో నిత్యం అన్నదానం లభిస్తుంది. భక్తులు అమ్మవారి దర్శనానంతరం ఉచితంగానే ఇక్కడ భోజనాలు చేయొచ్చునన్ని ఆలయ అర్చకులు అన్నారు.



# ప్రోటోకాల్ రగడపై ఇద్దరు ఉద్యోగస్తులను సస్పెండ్ ఎత్తివేయాలి

## ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** ఈనెల 17న ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ నందు జరిగిన కార్యక్రమంలో రాజకీయ నాయకులు వాళ్ల ఆధిపత్య పోరులో క్రింది స్థాయి ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్‌ను వెంటనే ఎత్తివేయాలని జోగులాంబ జిల్లా కేంద్రంలోని ఆదివారం శ్రుతి వనంలో ఏర్పాటు చేసిన విలేఖరు ల సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదనపు కలెక్టర్ సిసి రాఘవేంద్ర, అదేవిధంగా శాంతి భద్రతలను రక్షించే కానిస్టేబుల్ మల్లేష్ ని సస్పెండ్ చేయడము ప్రజా సంఘాల తరఫున ఖండిస్తున్నామనీ, జోగులాంబ గద్వాల జిల్లాలో రాజకీయ ఆధిపత్య పోరు గత రెండు సంవత్సరాల నుంచి రాజకీయ నాయకులు ఒకరి బలం ఒకరు నిరూపించుకోవడం కోసం అధికార కార్యక్రమాలలో ఆధిపత్యం చెలాయించడం కోసం రాజకీయ నాయకులు ఉద్యోగస్తులను బలి పశువు చేస్తున్నారనీ ,ప్రోటోకాల్ ని పాటించడం పై అధికారులకు సంబంధించినటువంటి ప్రోటోకాల్ నిబంధన ప్రకారము జిల్లా గ్రంథాలయ చైర్మన్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గాని ఇద్దరు ప్రోటోకాల్ వర్తించదనీ, ఇక్కడ జరిగినటువంటి విషయం రాజకీయ వర్గ పోరు ఆదిపత్యపరు నిరూపించడం కోసం రాజకీయ నాయకులు కొట్లాడుకొని ఆ తప్పిదాన్ని పై అధికారులు క్రింది స్థాయి ఉద్యోగులను బలి పశువులు చేయడం జరిగినదనీ, ఉద్యోగస్తులు వాళ్ళ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తారు తప్ప ఏ రాజకీయ నాయకులకి ఏ పార్టీకి వత్తాసు పలకరు కావున సస్పెండ్ చేసినటువంటి అదనపు కలెక్టర్ సీసీ ని, శాంతిభద్రతలు కాపాడే పోలీసువిధుల్లోకి తీసుకొనగలరని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయనీ, రాజకీయ నాయకుల యొక్క పొరపాటును మళ్ళీ వేదికల దగ్గర జరగకుండా ఉండాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయనీ, సస్పెండ్ చేసినటువంటి రాఘవేంద్ర ని,శాంతి భద్రతను కాపాడే పోలీస్ మల్లేశం ని వెంటనే విధులకు తీసుకోవాల్సిందిగా ప్రజా సంఘాలు కోరుతున్నామనీ వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్ శంకర ప్రభాకర్, ఉమ్మడి పాలమూరు జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు ఎండి సుభాన్ , బహుజన రాజ్యసమితి నాయకుడు వాల్మీకి, దళిత సంఘాల నాయకుడు ఆర్.మోహన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కురువ పల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా నాయకుడు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపు కోవా

## - ఎస్పీ. యోగేష్ గౌతమ్

**నారా యణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను శాంతి యుతంగా భక్తి శ్రద్ధలతో జరుపూ కోవాలని జిల్లా ఎస్పీ శయోగేష్ గౌతం ఒక ప్రకట నలో కోరారు. జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు దుర్గా దేవీ నవరాత్రి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాలను నారాయణపేట జిల్లాలో మొత్తం 156 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింద ని, దుర్గామాత విగ్రహాల దగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంటపాల దగ్గర ఆర్గనైజర్స్ బాధ్యత కలిగిన ఇద్దరు వ్యక్తులు 24/7 ఉండాలని వారు మండపాల దగ్గర అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసు కోవాలని తెలిపారు. మండ పాల దగ్గర పోలీస్ పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసులు తనిఖీ చేయు సమయాలలో ఆర్గనైజర్స్ సహకరించాలని కోరారు. దుర్గామాత పూజల కు, సందర్శనానికి వచ్చే ప్రజ లకు మహిళలకు, యువతు లకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మంట పాల దగ్గర కరెంటు వైర్లతో ప్రాబ్లం లేకుండా వైర్లు కిందకు వేలాడకుండా జాగ్రత్తలు పాటించాలని, మంటపాల దగ్గర ఏలాంటి అగ్ని ప్రమాదలు జరగకుండా ఫైర్ సేఫ్టీ జాగ్రత్త చర్యలు తీసుకోవా లని, అగ్ని ప్రమాద నివారణ గురించి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవా లని తెలిపారు. మండపాలు దగ్గర, కాలనీలో నిర్విరా మంగా పోలీసు పెట్రోలింగ్, బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలి పారు. మంటపాల దగ్గర వాలంటీర్స్ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా కొత్తగా, అపరిచిత వ్యక్తులు తిరు గుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దుర్గామాత ఉత్సవాల్లో టపాసులు నిషేధించడం జరిగిందని,డి జే లకు ఎలాంటి అనుమతి లేదు అని, చిన్నపాటి లౌడ్ స్పీకర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా రాత్రి 10 గంటల వరకు స్పీకర్లను బంద్ చేయాలని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం రోజు వారి వారి అనుకూల ప్రకారం వారికి దగ్గరలో ఉన్న బావులు, చెరు వులలో, కాలువలలో మొదల గు చోట్ల వేసేటప్పుడు పెద్దవా రు మాత్రమే ముందుకు



వెళ్లి విగ్రహాన్నివేయాలని చిన్న పిల్లలని దగ్గరికి చెరువుల దగ్గరకి రానీయరాదని ఎస్పీ గారు సూచించారు. సోషల్ మీడియాలో అనవసర విష యాలు షేర్ చేయరాదని ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టరాదని అలాంటి వారిపై నిఘా ఉంచి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే సోషల్ మీడియాలో ప్రచారం అయ్యే అసాత్యా పచా రాలను ప్రజలు నమ్మరాదని ఎస్పీ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలి ఎస్పీ కోరారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



**గట్టు, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గట్టు మండలం ఆలూరు గ్రామానికి చెందిన బికేయంఆర్ అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలూరు మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడ, మాజీ విద్య కమిటీ చైర్మన్ తిమ్మప్ప, డీలర్ తిమ్మప్ప, రూమ్ నర్సింలు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



**మల్దకల్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిజన్మదిన సందర్భంగా ఆదివారం మల్దకల్ మండలం ప్రముఖులు,మాజీ ప్రజా ప్రతినిధులు గద్దం కృష్ణారెడ్డి,వై ప్రభాకర్ రెడ్డి,వై సత్యరెడ్డి,ఆర్ విక్రమ్ శేషంపల్లి నరసింహులు,రమేష్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,పటేల్ ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కిశాలు వా కప్పి పుష్ప గుచ్ఛం, నోటు పుస్తకాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కృష్ణ సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** కృష్ణ మండలం జ్ఞాన సంగమ పాఠశాలలో పని చేస్తూ జిల్లా ఉత్తమ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సుకన్య, శ్రీదేవి లను మహబూబ్ నగర్‌లో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. నిర్వహించిన ఘనమైన కార్యక్రమంలో, జ్ఞాన సంగమ పాఠశాలకు చెందిన ప్రతిభావంతమైన అధ్యాపకులు సుకన్య, శ్రీదేవీ, జిల్లా బెస్ట్ టీచర్ అవార్డును అందుకోవడం మా పాఠశాలకు గర్వకారణం అని ఈ అవార్డు మా ఉపాధ్యాయుల కృషి, నిబద్ధత, విద్యార్థులపై చూపిన స్నేహభావం, సమర్పణకు లభించిన గౌరవం అని,ఒక మంచి గురువు విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దుతారనీ సమాజాన్ని మారుస్తారు అని, మనం తరచూ వింటాము. నేడు ఆ మాటల నిజాన్ని మళ్లీ నిరూపిస్తూ మా స్కూల్ గురువులు ఈ అవార్డుకు అర్హులైనందుకు ఎంతో ఆనందంగా ఉంది.సుకన్య ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ విద్యార్థులకు మాతృసమానమైన ప్రేమ, శ్రద్ధ చూపుతూ, వారి భవిష్యత్తు బాటలో వెలుగులు నింపుతున్నారు. అలాగే శ్రీదేవి ఉపాధ్యాయులు క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచి, ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరణనిస్తున్నారు .జ్ఞాన సంగమ స్కూల్ తరపున ఈ ఇద్దరు ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు, గుర్తింపులు, విజయా లు అందుకోవాలని మనస్ఫూ ర్తిగా కోరుకుంటున్నాము. ఇది మా స్కూల్‌కు మాత్రమే కాకుండా, మొత్తం కృష్ణ మండలానికి గర్వకారణం. మీ కృషి వలన విద్యార్థుల భవిష్యత్తు మరింత వెలుగు లు నింపాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆశిస్తున్నామని కృష్ణ మండలం భారత రాష్ట్ర సమితి పార్టీ, యువ నాయకుడు గురుజాల్ శివరాజ్ పాటిల్ అన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర

- పూజా కార్యక్రమాలకు హాజరైన
- ఎంపీడీకే అరుణ



**నారాయణపేట బ్యూరో సెప్టెంబర్ 21(జనంసాక్షి):** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ,భవాని మాత బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి రథయాత్ర ఆదివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమావాస్య రోజు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వెండి రథం శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ మాత చిత్రపట రథాన్నివిజయ సాయి కాలనీలోని ఏవి మందార నివాసం నుండి రథయాత్ర ప్రారంభం అయ్యింది. ఈ రథయాత్ర ఎంపీ డీకే అరుణ పూజా కార్యక్రమాలు హారతి నిర్వహించి ప్రారంభించారు. ఈ రథయాత్ర సాయి విజయ్ కాలనీ నుండి ప్రారంభం అయ్యి పాత బస్టాండ్, సుభాష్ రోడ్, మధ్యల్ బీడ్ దామరగిద్ద, గడ్డి మున్కన్ పల్లి, కాన్ కుర్తిమీదుగా యానగుంది లోని సూర్య నంది క్షేత్రానికి చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో కె రతంగ్ పాండు రెడ్డి, సత్య యాదవ్, సత్య రఘుపాల్ రెడ్డి, బండి శివరాం రెడ్డి ,బసతీష్ గౌడ్ లతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గట్టు కేజీబీవీ విద్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**గట్టు, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** గట్టు మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ విశ్వవిద్యాలయంలో గట్టు మండల యువ నాయకులు గాజుల సంతోష్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులకు 400 ప్లేట్లను వితరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు పి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్లేట్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జి కృష్ణ, పి హనుమంత్ రెడ్డి, చంద్రశేఖర్, ఎండి వహాబ్, తెలుగు తిమ్మప్ప, గోరంట్ల గోవిందు,లక్ష్మణ, బొజ్జన్న, గోవిందు, గాజుల ప్రాణేష్, వీరన్న, బజారి,నర్సింలు, నవీన్ చారి, వీరేష్ పాల్గొన్నారు.



### ఘనంగా ప్రారంభమైన

## ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**చేర్యాల సెప్టెంబర్ 21(జనంసాక్షి):** తొలిరోజు బతుకమ్మ పండుగలో మొదటిరోజైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆహ్లాదంగా సాగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు ఊరూ వాడలా రంగురంగుల పూలను ఒద్దికగా పేర్చి బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడుతున్నారు. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా చౌరస్తాలన్ని బతుకమ్మలతో ఆడపడుచుల ఆట-పాటలతో మురిసిపోయాయి. మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడి వాతావరణం నెలకొంది. బతుకమ్మ పండుగలో మొదటిరోజైన ఎంగిలిపువ్వు బతుకమ్మను తీరొక్క పూలతో అందంగా తీర్దిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడుతు న్నారు. తెలంగాణలో మహిళలకు మహా ఇష్టమైన పండుగ బతుకమ్మ వేడుక. ఆదిపరాశక్తిని అరవిరిసిన సుమాల్లో దర్శిస్తూ పాటలతో ప్రస్తుతిస్తూ పరవశించిపోతారు. 9 రోజుల ఈ వేడుకలో తంగేడు, జిల్లేడు, గునుగు, చేమంతి ఇలా ఎన్నెన్నో కుసుమాలు ఈ పండుగ కోసమే పూశాయా అనిపిస్తాయి. బతుకమ్మ పండుగను ఆధ్యాత్మిక సాధకులు సామూహిక శక్తి ఉపాసనగా ఆత్మచైతన్యానికి మేల్కొలుపుగా భావిస్తారు. తొలి రోజు ప్రారం భమైన పండుగలో మహిళలు ఎంతో ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.

## భగలాముఖి క్షేత్రంలో జోగినపల్లి సంతోష్ పూజలు



**శివ్వంపేట సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** మండల కేంద్రమైన శివ్వంపేట లో వెలసిన బగలాముఖి శక్తి పీఠం లో ట్రస్ట్ చైర్మన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య పర్వ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పీఠంలో కొలువైన శక్తి స్వరూపిణి భగలాముఖి అమ్మవారిని ఆదివారం మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ రావు, మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి తో కలిసి అమ్మవారిని దర్శించుకొని ఆలయ ంలో ప్రత్యేక పూజలు చేపట్టారు, అంతకుముందు ఆయన హెూమం అర్చనలు మొదలైన పూజలు నిర్వహించారు. పూజలు ముగిసిన తర్వాత శివంపేట పూర్వ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బా రమేష్ గుప్తా, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, సభ్యులు వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్ కొవ్వూరి వెంకటేష్, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వం మిగిలిన పదోన్నతులను త్వరలోనే భర్తీ చేస్తుంది,

# ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేస్తుంది

- పిఆర్ టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయి రెడ్డి
- పిఆర్ టియూ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



**తిమ్మాజిపేట, సెప్టెంబర్ 21(జనంసాక్షి):** ఇటివల పదోన్నతి పొందిన పిఆర్ టియూ లో పని చేస్తున్న ఉపాధ్యాయులను నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల పిఆర్ టియూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించటం జరిగింది.మండల పిఆర్ టియూ తెలంగాణ అధ్యక్షులు కొల్లి జైయపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పానుగంటి శేఖర్ లు ఈ కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండలం నుంచి పదోన్నతి పైన వెళ్లిన నందకిశోర్, లక్ష్మి నారాయణ ,రాధకృష్ణ, పవన్ లను సన్మానం చేయటం జరిగింది.అదేవిదంగా జిల్లా పిఆర్ టియూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎస్.సాయిరెడ్డి ని పదోన్నతి పై తిమ్మాజిపేట మండలానికి రావటం తో వారికి సన్మానం చేయటం జరిగింది.ఈ సందర్బంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి మాట్లాడుతు రాష్ట్ర చరిత్రలోనె గతంలో ఎప్పుడు లేని విదంగా గత సంవత్సరం బదిలీలు, పదోన్నతి, ఈ సంవత్సరం కూడ పదోన్నతి ఇప్పించిన సంఘం మనదేనని, ఈ ఘనత మనకే దక్కుతుందని అన్నారు.అదేవిదంగా పాఠశాలలు తెరచిన వెంటనే విద్యార్థులకు ఉచిత దుస్తులు,పాఠ్య పుస్తకాలు,ఈ సంవత్సరం నుండి నోట్ పుస్తకాలు ఇవ్వటం జరిగింది.అదేవిదంగా పాఠశాలల్లో స్కావెంజర్ ల నియామకం,స్కూల్ గ్రాంట్ లు విడుదల చేయించటం లో రాష్ట్ర నాయకత్వం ముందుందన్నారు.అతి త్వరలో మిగిలిన పదోన్నతి పోస్ట్ లు కూడ ప్రభుత్వం భర్తీ చేస్తుందని, ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు ఇవ్వనుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివ రాం గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పీ. అశోక్, తాడూర్ మండలం ఉపాధ్యయులు, బిజీనపల్లి మండలం అధ్యక్షులు శివశంకర్,రాజు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 36వ అమావాస్య అన్నదానం



**తూప్రాన్ సెప్టెంబర్ 21(జనంసాక్షి):** అమావాస్య అన్నదాన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఐ వి ఎఫ్ జిల్లా జిల్లా అధ్యక్షులు ఉప్పల నరసింహులు తెలిపారు 36వ ఆర్యవైశ్య అమావాస్య అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలోని ముఖ్యమైన వ్యాపార కేంద్రాలలో అమావాస్య అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నారు తూప్రాన్ పట్టణానికి చెందిన ఉప్పల విజయలక్ష్మి స్వప్న నాగరాజు గుప్త ప్రసన్న భాస్కర్ గుప్తల ఆధ్వర్యంలో 36వ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు మిత్రు దేవతలకు శాంతి కలుగుతుందని ప్రతి నెల నిర్వహించడంతో అన్నదానానికి ప్రజలు నుంచి విశేష స్పందన వస్తుందని అన్నారు జిల్లా ఉపాధ్యక్షుల కుంటాల రాజేశ్వర్ గుప్తా ఐడియా పట్టణ అధ్యక్షుడు ఉప్పల అశోక్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్ బాలేశ బుక్క విజయ్ నాగరాజు చిట్టి మిల్ల శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన వీరభద్రేశ్వర స్వామి అలయం



**రాయికోడు,సెప్టెంబర్ 21,(జనంసాక్షి) :** మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవాలయం అమావాస్య సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది.ఈ ప్రాంతం భక్తులే కాకుండా మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి ఉదయం నుండే బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి ఈవో శివ రుద్రప్పలు దేవాలయంలో అన్ని ఏర్పాటు చేశారు.పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దేవాలయంలో తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు.వారికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తధానంతరం దేవాలయంలో అన్న ప్రసాదం చేపట్టారు.

**హనుమాన్ మందిర్ లో అన్న ప్రసాదం:** రాయికోడు చౌరస్తాలోని హనుమాన్ మందిర్ వద్ద అమావాస్య సందర్భంగా చిమ్నపూర్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు ఈ సందర్భంగా శనివారం రాత్రి అంతా దేవాలయంలో భజన కీర్తనలు నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఉంటూ వారి మాన్నలు పొందాలి

- మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**శివ్వంపేట సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి మన్ననలు పొందాలని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చిలప్ చెడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేషసాయి రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన వేడుకలకు ఆదివారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ప్రముఖులు హాజరై శేషా రెడ్డినీ శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా నాయకులు కావాలంటే ఎల్లప్పు డూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వారి యొక్క దీవెనలు పొందాలని నవయువ నాయకత్వానికి ఆయన ఉద్బోదించారు. అలాగే అంతకు ముందు శేషసాయిరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు జిల్లా నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంగలి స్వామి, బండారి కిష్టయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు బండారి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు బండారి నగేష్, బండారి ముత్యాలు, బండారి ఎల్లయ్య, బండారి శ్రీనివాస్, బండారి నగేష్, శివరామ గౌడ్, బండారి గోపి, బండారి సాయి కిరణ్, గాండ్ల దాసు, పిల్లి మణికంత, బండారి ప్రవీణ్, పిల్లి నరేష్, బండారి శ్రీకాంత్, తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులచే రాయబడిన

# బతుకమ్మ పాటల పుస్తకం



**చేర్యాల సెప్టెంబర్ 21(జనంసాక్షి):** చేర్యాల మండలం అర్జున్ పట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు తమ స్కూల్ ఉపాధ్యాయుడు రామచంద్ర మూర్తి పర్యవేక్షణలో బతుకమ్మ పాటల పుస్తకం వ్రాశారు. ఆ పాటల పుస్తకాన్ని విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు, కవి, రచయిత రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలు పండుగలు మానవ జీవన మార్గాలు అందుకే శాస్త్రం సైన్స్ రెండు రైలు పట్టాల వంటివి అని వాటిని విడదీస్తే జీవించడం కష్టం అని అందుకే మనిషి మనీషిగా మారడానికి తొమ్మిది గుణాలు అత్యంత ప్రధానం అని అవి సేవ, ప్రేమ,దానగుణం పెద్దల పట్ల మర్యాద, చదువు, సంస్కారం, ఇలా మొదలైన తొమ్మిది గుణాలను అంశంగా పూలు, వస్తువుగా తీసుకుని ఆర్జునపట్ల ఉన్నత పాఠశాల తొమ్మిది,పదవ తరగతి విద్యార్థులు ఈ పాటల పుస్తకం వ్రాశారన్నారు. ఉపాద్యాయుడు రామచంద్ర మూర్తి స్వీయ శిక్షణ కూర్పు మార్పు చేర్పులతో పిల్లలు రాసిన బతుకమ్మ పాటలు(అముద్రిత) పుస్తకాన్ని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, బతుకమ్మ ముందస్తు వేడుకలలో భాగంగా పాఠశాలలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ బతుకమ్మ పాటల పుస్తకం ఆవిష్కరణలో ఉపాద్యాయులు సుదర్శన్ రెడ్డి, గంగాప్రసాద్, కులకర్ణి, సరిత,రజిత, షాదుల్లాతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం

- ట్రాఫిక్ నియమాలను పాటించాలి
- ఎస్సై కే.హిమబిందు



**శ్రీరంగాపూర్ మండల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎస్సై కే.హిమబిందు ఆధ్వర్యంలో మండలంలో సైబర్ నేరాల పైన ట్రాఫిక్ నిబంధనల గురించి, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా, కంప్యూటర్, ఇంటర్నెట్ టెక్నాలజీలను ఉపయోగించి అపరిచిత వ్యక్తుల నుంచి కానీ సంస్థల నుంచి మోసపూరితమైన ఫోన్ కాల్స్ ద్వారా కానీ మెసేజ్ ల ద్వారా గాని ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయడం ద్వారా సైబర్ వ్యక్తుల నుంచి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి డబ్బులను దోచుకుంటున్నారు. కనుక అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ చేస్తే వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వకూడదని, అలాంటి ఫోన్ కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలియజేయడం జరిగింది. దసరా పండుగ సందర్భంగా తమ ఊళ్ళకు ప్రయాణం చేసేవారు ట్రాఫిక్ నియమాలనుఉల్లంగించకుండా ట్రాఫిక్ నియమాలను పాటించి తమ గమ్య స్థలాన్ని సురక్షితంగా చేరుకోవాలని ఎస్ఐ కె హిమబిందు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిడుగు పడి ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు



**మక్తల్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** పిడుగు పడి ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మక్తల్ మండలం లోని గోలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం జింకబో యి మమత, జింకబోయి సుజాత తమ వ్యవసాయ పొలంలో పనిచేస్తున్న సమయంలో మెరుపులతో కూడిన వర్షం పడడంతో చెట్టు కిందకు వెళ్లి కూర్చున్నారు. ఈ సమయంలో చెట్టుపై పిడుగు పడి మమత అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన సుజాత ను మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్ గాయపడిన సుజాతను పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు జిల్లా ఆస్పత్రికి తరలించే ఏర్పాటు చేశారు.

## సొంత ఖర్చులతో మరమ్మతులు

# చేసుకున్న కేపీఆర్ కాలనీవాసులు

**చేర్యాల సెప్టెంబర్ 21(జనంసాక్షి):** చేర్యాల మున్సిపాలిటీలో 4వ వార్డు సాయి కేపీఆర్ కాలనీలో గత కొన్ని రోజుల క్రితం మిషన్ భగీరథ నీటి పైప్ లైన్ వేయడం కోసం కాలువలు తీయడంతో రోడ్డు అస్తవ్యస్తంగా మారి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులను మున్సిపల్ అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడంతో కాలనీ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో రోడ్డుపై మట్టిని పోయించి మరమత్తు పనులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి కేపీఆర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరేళ్ల వీరమల్లయ్య గౌడ్, ప్రదాన కార్యదర్శి గందే వేణుగోపాల్ గుప్తా, కోశాధికారి మలిపెద్ది రామకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్నికల్లో ఏబీవీపీ ఘనవిజయం

• వనపర్తిలో విజయోత్సవ వేడుకలు




**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికల్లో ఏబీవీపీ ప్యానెల్ ఘనవిజయం సాధించిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ .. "హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికల్లో ఏబీవీపీ ప్యానెల్ వామపక్ష విద్యార్థి సంఘాల కూటమిపై క్లీన్ స్వీప్ చేసి, విద్యార్థుల ఆశలని నెరవేర్చింది. అధ్యక్షుడిగా శివ పాలేపు, ఉపాధ్యక్షుడిగా దేవేంద్ర, జనరల్ సెక్రటరీగా శృతి, జాయింట్ సెక్రటరీగా సౌరబ్ శుక్ల, స్పోర్ట్స్ సెక్రటరీగా జ్వాల ప్రసాద్, కల్చరల్ సెక్రటరీగా వీనస్ విజయం సాధించారు. స్కూల్ కౌన్సిలర్లు, బోర్డు మెంబర్లలో కూడా ఏబీవీపీ ఘనవిజయం సాధించింది.గత ఆరు సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ-వామపక్ష కూటమి వైఫల్యాలను గుర్తించిన విద్యార్థులు, ఏకతాటిగా నిలబ డి ఏబీవీపీకి పట్టం కట్టారు. హెచ్ యుసియు పరిరక్షణ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలలో ఎప్పుడూ ముందుండిన ఏబీవీపీనే విద్యార్థులు ఎన్నుకోవడం విశేషం. ఎన్‌ఎస్‌యుఐకినో ట కంటే తక్కువ ఓట్లు రావడం, వామపక్ష భావజాలం పతనం కావడం, విద్యార్థులు కాంగ్రెస్ రాజకీయాలను తిరస్కరించిన తేటతెల్లమైన సంకేతం. సోషల్ సైన్సెస్ విభాగాల్లో కూడా వామపక్ష ప్రొఫెసర్ల ప్రభావాన్ని పక్కన పెట్టి, విద్యార్థులు ఏబీవీపీని గెలిపించడం చారిత్రాత్మకం." అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగదీష్, బంటి, నితిన్, అనిల్, నందు, వెంకటేష్, పవన్, అభిషేక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వరాలయంలో వైభవంగా

### మహాలయ అమావాస్య వేడుకలు



**మక్తల్ , సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** అమావాస్య పర్వదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయం లో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దరామయ్య స్వామి, మహేష్ స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకాలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. అభిషేకం విశేష పూజలు అనంతరం స్వామివారికి విశేష అలంకరణ గావించారు. అలంకరణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి మహా మంగళహారతి అనంతరం ఉందెకోడ్ రవికుమార్ ఉమాదేవి దంపతులు అన్నదాన కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య, చిన్న కృష్ణయ్య, పోలేపల్లి అనంత కుమార్, వాకిటి అంజయ్య, నారాయణ రెడ్డి, జానమొల్ల పాపిరెడ్డి, నవీన్, పి .నాగరాజు, సివి.నాని, వంశీ, రవి, బి.ఆంజనేయులు, గుడిగండ్ల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట విద్యార్థికి మెడిసిన్ సీటు ఘన సన్మానం



**కృష్ణ, సెప్టెంబర్ 21(జనంసాక్షి):** కృష్ణ మండలం చెగుంట గ్రామానికి చెందిన విద్యార్థి ప్రదీప్ కు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో మెడిసిన్ సీటు దక్కింది.చేగుంట గ్రామానికి చెందినా ఐరాణి కీరప్ప కుమారుడికి కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల కామారెడ్డిలో సీటు వచ్చిన సందర్భంగా కుర్వ సంగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకువచ్చినందుకు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. అలాగే ప్రతి విద్యార్థి కష్టపడి జీవితంలో తమ లక్ష్యాన్ని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుర్వ సంగం మండల అధ్యక్షుడు మహాలింగప్ప , గ్రామ అధ్యక్షుడు డా.సిద్దు, శేఖర్, సాయిబన్న, పిడ్డప్ప, మల్లప్ప, మాలప్ప, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముడుమాల్ రాఘవేంద్ర స్వామి ఆలయ

### పూజారి గుండె పోటు తో మృతి



**కృష్ణ, సెప్టెంబర్ (జనంసాక్షి):** కృష్ణ మండలం ముడుమాల్ గ్రామ రాఘవేంద్ర స్వామి ఆలయ పూజారి చక్రపాణి ఆదివారం సాయంత్రం స్వర్గస్తులైనారు. అనా రోగ్యంతో రాయిచూర్ ఆస్పత్రిలో చికిత్స పొంది అక్కడి నుంచి ఆంధ్ర కర్నూల్ ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ సాయంత్రం తుది శ్వాస విడిచారు .చక్రపాణి ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నరు. కాగా ఇటీవల జిపివో పరీక్ష రాసి మరికల్ మండలం పెద్ద చింత కుంట గ్రామా నికి జీపివోగా ఎంపికయ్యారు.కానీ ఉద్యోగంలో చేరాక ముందే మృతి చెందారు. పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పలువురు సంతాపం తెలిపారు.

## నిరుపేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం అఖిల

• పంచర్ దుకాణం నడుపుతూ కూతురు ప్రోత్సహించిన తండ్రి



**వీపనగండ్ల, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన రాజు, వెంకటేశ్వరమ్మ దంపతుల ప్రథమ కుమార్తె అఖిల నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంబీబీఎస్ సీటు సంపాదించడం అభినందనీయమని స్వేరోస్ నాయకులు అన్నారు. ఎంబిబిఎస్ సీటు సంపాదించిన సందర్భంగా అఖిలను స్వేరో సంఘ నాయకులు సాల్వాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ వికలాంగుడైన తన తండ్రి కల నెరవేర్చడానికి చదువుని ఇష్టంగా చదువుతూ పట్టుదలతో మెడిసిన్ సీటు పొందడం అఖిల ప్రతిభకు నిదర్శనమని అన్నారు.మండల కేంద్రంలో ప్రాథమిక విద్య అభ్యసించిన అఖిల ఉన్నత విద్య కోసం కమ్మదానంలోని గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి, మెడిసిన్ చదువు కోసం గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాలలో శిక్షణ పొంది విజయం సాధించడం అభినందనీయమని అన్నారు.డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల కార్యదర్శిగా ఉన్న సమయంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అందుకునే విధంగా శిక్షణ ప్రోత్సాహం ఇచ్చారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరమల ప్రకాష్ స్వేరో,వైస్ ప్రెసిడెంట్ తోలు రామకృష్ణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ కేతాపగా మధు,జాయింట్ కార్యదర్శి మహేష్, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు రామచంద్ర స్వేరో,సూపర్ టి.వి విలేఖరి మీసాల నాగరాజు,జిల్లా స్వేరో సీనియర్ నాయకులు వేణు, బాలరాజు స్వేరో,అంజిస్వేరో,మహేష్ స్వేరో,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరంలో శ్రమదానం



**మెదక్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** జిల్లాలోని కొల్చారం మండలం పోతం శెట్టిపల్లి ఉన్నత పాఠశాలలో ఆదివారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కి చెందిన యు ఎన్ ఐ ఎల్ -1 ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తమ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆదివారం యోగతో తమ దినచర్యను ప్రారంభించారు. అనంతరం అల్పాహారం స్వీకరించిన తర్వాత పి జి లో ఎక్సైజ్ నిర్వహించి వారు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రమదాన కార్యక్రమంలో భాగంగా పోతంశెట్టిపల్లి గ్రామంలో గ్రామంలోని ప్రధాన రహదారి పొడుగునా పిచ్చి మొక్కలను , చెత్తను, గడ్డిని తొలగించారు. పోతంశెట్టిపల్లి గ్రామంలోని పేరు పోయిన వ్యర్థాలను తొలగించారు. అనంతరం పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లలతో ఉ ట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాహిత్య కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ , యు ఎన్ ఐ టి -1 ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. రాత్రి సాంస్కృత కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలకు

## ముస్తాబైన అమ్మవారి మండపం



**చారకొండ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** చారకొండ మండల పరిధి జెడ్ పి హెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్ లోని గత 20 సంవత్సరాలుగా దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేస్తారు. దేవీ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు అమ్మ వారి మంటపంలో అమ్మవారికి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. 22 సోమవారం నుంచి దసరా శరన్నవరాత్రులు ప్రారంభం కాను న్నాయి. ఈ ఉత్సవాల కోసం గ్రామ యువకులు ఆకర్షనీయమైన మం డపాన్ని అలంకరించారు. ఈ నేపథ్యంలో విజయదశమితో కలిపి 11 రోజులపాటు దసరా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటారు. 11 రోజు లపాటు కనకదుర్గమ్మ 11 అలంకారాలలో భక్తులకు దర్శనం దర్శన మివ్వ నున్నారని యువకులు వెల్లడించారు. అమ్మవారి అలంకరణ షెడ్యూలు వెల్లడించారు

సెప్టెంబర్ 22- బాల త్రిపుర సుందరి దేవి
సెప్టెంబర్ 23-గాయత్రీ దేవి
సెప్టెంబర్ 24- అన్నపూర్ణాదేవి
సెప్టెంబర్ 25- కాత్యయన్ని దేవి
సెప్టెంబర్ 26 -లక్ష్మీదేవి
సెప్టెంబర్ 27- లలితా దేవి
సెప్టెంబర్ 28- రాజరాజేశ్వరి దేవి
సెప్టెంబర్ 29- సరస్వతి దేవి
సెప్టెంబర్ 30 -దుర్గాదేవి
అక్టోబర్ 1 - మయిషాసురమర్ధిని దేవి
అక్టోబర్ 2 వాసవి కన్యకా పరమేశ్వరి దేవి

9 అవతారాలతో అమ్మవారు దర్శనమిస్తుందని ఈ సందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన రామాపురం విద్యార్థి ఎం. చంద్రశేఖర్.



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి మాజీ ఎంపీటీసీ మాల వెంకట్రాముడు,మాల వరల క్ష్మి కుమారుడు మాల చంద్రశేఖర్ మంచి ర్యాంకు సాధించి రామగుండం సింగర్ణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో సీటు సాధిం చాడు. అదేవిధంగా గ్రామం నుండి విద్యార్థి మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల రామాపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# కన్యకా పరమేశ్వరి దసరా ఉత్సవాల పుస్తకావిష్కరణ

- **వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు**



**కల్వకుర్తి సెప్టెంబర్ 21(జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవాల కార్యక్రమాలపై ముద్రించిన పుస్తకాన్ని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తొలత అమ్మవారి కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం నుండి ఉత్సవాలకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన చెప్పారు. మొదటిరోజు అమ్మవారిని ధాన్య లక్ష్మీదేవి అలంకరణ లో అలంకరిస్తున్నామని వెల్లడించారు. వేకువ జామున 5 గంటల నుండి ఉత్సవాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాల తో అలంకరించడంతోపాటు పట్టణ ముఖ్య కూడలలో మైకులను ఏర్పాటు చేసి దేవాలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలను భక్తులకు పట్టణ వాసులకు తెలిసే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రతినిత్యం ఆలయానికి విచ్చేసే భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు జూలూరు రమేష్ బాబు చెప్పారు. అక్టోబర్ 2న దసరా పండుగ, 4న అమ్మవారి ఊరేగింపు అవబ్రుద స్నానంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాస శేఖర్, మాజీ ఎంపిటిసి కల్మిచర్ల గోపాల్, ఉత్సవ కమిటీ కార్యదర్శులు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికారులు గిరిబాబు, తరుణ్, గంప వెంకటేష్, ముత్యాలు, కిషన్, ప్రవీణ్, సామల నరసింహ, కృష్ణయ్య, పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దర అమావాస్య ఎంగిలి పువ్వుల బతుకమ్మ



**మెదక్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** కొల్చారం మండల ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా పెద్దర అమావాస్య ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ. ఈ ఏడాది సెప్టెంబర్ 21 అమావాస్య ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభం అవుతుంది. 9 రోజుల పాటు గౌరీదేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. ఈ నేపథ్యంలో తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా అమ్మవారిని పూజిస్తారు. ఈ క్రమంలో ఎంగిలి పూల బతుకమ్మ విశిష్టత వివిధ రకాల నైవేద్యాలు సమర్పిస్తారు అమావాస్య రోజు నుంచి తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది. ఇదే సందర్భంగా గౌరీ దేవిని రోజుకో రూపంలో 9 రోజుల పాటు 9 రూపాల్లో పూజిస్తారు. బతుకమ్మ పండుగలో భాగంగా మొద టి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా అమ్మవారిని ఆరాధిస్తారు. ఈక్రమంలో తెలంగాణలోని విద్యార్థికి బతుకమ్మ దసరా సెలవులు ఇవ్వడంతో గ్రామాల్లో బతుకమ్మ సందడి మొదలైనట్టే ఈ బతుకమ్మ వేడుకల్లో చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మ గౌరమ్మను అందమైన పూలతో అలంకరించి సంతోషాలను వ్యక్తం చేస్తారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బతుకమ్మ వేడుకలు



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఆదివారం బతుకమ్మ వేడుకల్లో వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ,ఉపాధి కల్పన శాఖ,డిస్ట్రిక్ట్ ఇన్ఫర్ మెటిక్స్ శాఖ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ కు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలకు పాడుతూ బతుకమ్మ ఆడడం జరిగింది.

**రేపు పిల్లల మర్రి లో బతుకమ్మ వేడుకలు:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పిల్లల మర్రిలో నేడు(సెప్టెంబర్ 22 సోమవారం) న జిల్లా యంత్రాంగం తరపున ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో వివిధ పర్యాటక ప్రదేశాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించాలని షెడ్యూల్ ప్రకటించి సెప్టెంబర్ 22 న పిల్లల మర్రి పర్యాటక కేంద్రం లో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## డిగ్రీ కాలేజీ శాశ్వత భవనం కోసం స్థలం

### పరిశీలన చేసిన అధికారులు

**మక్తల్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** డిగ్రీ కాలేజీ శాశ్వత భవనం కోసం పట్టణ కేంద్రంలోని సంత బజారులోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ ఫిష్ మార్కెట్ ను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు అధికారులు పరిశీలించారు. విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ఏఈ నాయక్ తోపాటు మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏఈ నాగ శివ, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజీ భవనం కోసం పూర్తి అంచనాలు రూపొందించి, నివేదిక సిద్ధం చేయాల్సిందిగా మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. నూతన హంగులతో పూర్తి సదుపాయాలతో డిగ్రీ కాలేజీ శాశ్వత భవనం అందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపొందించాలని మంత్రి ఆదేశాల మేరకు సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ స్థల పరిశీలనలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, ఫయాజ్, నాయకులు బోయ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పొలం వద్ద ఇసుక డంపులు



**భూత్పూర్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** పట్టణంలో భారీగా ఇసుక డంపులు భారీగా ఉన్నాయి.తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఒ వ్యవసాయ పొలంలో ఇసుక డంపు చేసి వారు భారీ ధరకు ఇసుక విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ లోడు రూ. 5వేలకు విక్రయి స్తున్నట్లు సమాచారం. మండలంలో ఇసుక కొరత సృష్టించడంతో సీసీరోడ్లు, ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఏర్పడుతోంది. దీంతో నిర్మా ణాలు ఆగిపోతున్నాయి.ఇటీవల కురిసిన వర్షాలకు మండల పరిధిలోని పోతుల మడుగు వాగు వెంట ఇసుక రావడంతో అక్రమంగా తరలించే వారికి ఇసుక కాసులు కురిపిస్తోంది. దీనికితోడు వరదలు రావడంతో ఇసుక దొరకకపోవడంతో డంపు చేసినవారు ట్రాక్టర్ లోడు రూ.5 వేలకు విక్ర యిస్తున్నారు. ఇసుక డంపులు చేసిన వారికి అధికారులు, నాయకుల మద్దతు ఉండడంతో చెప్పిన ధరకు విక్రయి స్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు, సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టే వారికి ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణాలు నిలిచి పోతున్నాయి.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న మెడికల్ డ్రగ్ ఇన్స్పెక్టర్

**మల్దకల్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** మండల కేంద్రంలో నిఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం గద్వాల జిల్లా మెడికల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారికి స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని ఆలయ నిర్వాహకులు పట్వారి అరవిందరావు,అర్చకులు మధుసూనాచారి,చంద్రశేఖర రావు,పూజారులు అందజేశారు.



## భగలా శక్తిపీఠానికి రూ. 54 వేల విరాళాన్ని అందజేసిన వరగంటి రమేష్ గుప్తా స్వర్ణ దంపతులు



**శివ్వంపేట సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామంలో కొలుదిరిన బగలాముఖి శక్తిపీఠంలో ఉపసాకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణ లో ఆదివారం అమావాస్య పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు భగలాముఖి దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకొని పూజలు హెూమం నిర్వహించారు. అలాగే శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారికీ శివంపేట గ్రామానికి చెందిన వరగంటి స్వర్ణ రమేష్ గుప్తా, దంపతులు 54 వేల రూపాయల విరాళాన్ని బగలాముఖి ట్రస్ట్ చైర్మన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ కు అందజేశారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ గ్రామ అధ్యక్షులు ముద్దగళ్ల లక్ష్మీనర్సయ్య, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్ బాసంపల్లి పోచగౌడ్, వెంకటేష్, సీనియర్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్, డీ. అశోక్, కొత్తపేట శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## తొలి, మలితరం ఉద్యమ నాయకుడు బాపూజీ



**జడ్చర్ల, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** తెలంగాణ తొలి, మలితరం ఉద్యమ నాయ కుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జడ్చర్ల మండల విద్యావనరుల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ తొలి, మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించిన గొప్ప సంఘసంస్కర్త అని ఆయన సేవలను కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 1969 లో మంత్రి పదవిని కూడా త్యాగం చేశారని, ఆంధ్ర పాలకుల వివక్షను స్వయంగా ఎదుర్కొని తన అభిప్రాయాలను మార్చుకుని 1969 నాటి తెలంగాణ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించారని, 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమానికి అండగా నిలిచిన మహా నాయకుడు అన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత ముస్లిం, పస్పంద, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఫకీర్ జాంగిర్ పాష, బీసీ జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయకుమార్, జములయ్య తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..!

**'ఎంగిలిపూల'తో సంబురాలు ప్రారంభం**
**తొమ్మిది రోజులు తీరొక్క పూలతో పూజలు**
**గౌరమ్మను పూజిస్తే లక్ష్మీదేవిని పూజించినట్లే**
**సద్దుల బతుకమ్మతో ఉత్సవాల ముగింపు**
**తెలంగాణ పూల పండుగకు సర్వంసిద్ధం**







**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 21( జనం సాక్షి)**

మహాలయ పక్ష అమావాస్య రోజున ప్రారంభమయ్యే ఈ పండుగ అష్టమి రోజున సుద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. అమావాస్య రోజున మట్టితో చేసిన బొడ్డెమ్మను సాగనంపి ఆ తెల్లవారు నుంచి ప్రతి రోజు సాయంత్ర రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట పెట్టి ఆడపడుచు లంతా ఆటపాటలతో బతుకమ్మలను ఆరాధిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యమైన పండుగ బతుకమ్మ.. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే పండుగ కోసం మహిళా లోకం ఎదురుచూస్తూ ఉంటుంది. ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ ప్రాంతాల్లో ఆదివారం నుంచి ఎంగిలిపువ్వు బతుకమ్మతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. బతుకమ్మ సంబరాలపై ' జనం సాక్షి' ప్రత్యేక కథనం.

**సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిభింబించే పండుగే..**

వలయాకారంలో చుట్టూ చేరే ముత్తైదువలు.. అడుగుల్లో అడుగేస్తూ, చప్పట్లతో చప్పట్లు కలు పుతూ పాటకు పల్లవి కలుపుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిభింబించే పండుగే బతుకమ్మ. ఓవైపు పూల గంధాలు, విరిసీ విరియని రంగురంగుల పూలు, అనురాగంతో వస్తున్న తీయని పాటలు ఎంతటి వారినైనా ఇట్టే ఆకర్శిస్తుంది

**తెలంగాణ ప్రత్యేకం..**

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో విశే షమైన ప్రాచుర్యాన్ని పొందిన పండుగ బతు కమ్మ. తొమ్మిది రోజుల పండుగలో మొదటి ఎని మిది రోజులు పెళ్లి కాని యువతులు ఆడతారు. దీనిని బొడ్డెమ్మ అని కూడా అంటారు. తొమ్మిదో రోజు మహిళలు బతుకమ్మ పేర్చి ఇంటిల్లి పాది పండుగ జరుపుకుని ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పి స్తారు. దీనిని సద్దుల బతుకమ్మ అంటారు. ఆయా ప్రాంతాల్లో లక్ష్మి, సరస్వతి స్తోత్రాలు, కథలు చెప్పుకుంటూ ఉత్సాహంగా జరుపుకుంటారు.

**రోజుకో పేరుతో ఉత్సవం**

తొమ్మిది రోజులపాటు వేరు వేరు పేర్లతో అలం కరించే ఈ బతుకమ్మల్లో చివరిదే సద్దుల బతుకమ్మ. చివరి రోజు సంబారాన్నే సద్దుల బతుకమ్మ అంటారు. దసరాకు రెండు రోజుల ముందు ఈ పండుగ వస్తుంది. బతుకమ్మ పండుగకు 15 రోజులు ముందు వెనక తెలంగాణ ప్రాంతాల్లో అంతా సంతోషకర వాతా వరణమే కనిపిస్తుంది. ఇది వర్షాకాలం చివర, శీతా కాలం తొలిరోజుల్లో వస్తుంది కనుక వర్షాల వల్ల చెరు వులన్నీ నీటితో నిండి ఉంటాయి. రకరకాల పూలు పూస్తాయి. గునుగు, తంగేడి పూలు ప్రతి చోట కనిపి స్తాయి. బంతి, చేమంతి, నందివర్ధనం వంటివి ఇదే సమయంలో బాగా పూస్తాయి. సీతాఫలాలు నోరూరి స్తాయి. జొన్న పంట కోతకు సిద్ధంగా ఉంటుంది. వీటి నేపథ్యంలో బతుకమమ్మను తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని రంగురంగుల పూలతో కీర్తిస్తూ పండుగ జరుపుకుంటారు. ఆడపడుచులు అత్తవారి ఇంటి నుంచి పుట్టింటికి చేరుకుంటారు. ఈ వారం రోజుల్లో వీరు రోజు చిన్న బతుకమ్మలను తయారు చేసి సాయంత్రం వాటి చుట్టూ తిరుగుతూ ఆడి పాడుకొని వాటిని సమీప చెరువుల్లో నిమజ్జనం చేస్తారు.

**తీరొక్కపూలతో : లక్ష్మి, తక్కడపల్లి మునిపల్లి మండలం**



తీరొక్క పూలతో తయారు చేసే బతుకమ్మలను చూడటానికి ఎంతో అందంగా ఉంటాయి. చిన్నప్పటి నుంచి బతుకమ్మ ఆడుతున్నాను. మహిళలందరం ఒకచోటకు చేరి రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ ఆడుతుంటాం.

**పుట్టింటికి ఆడబిడ్డలు**

బతుకమ్మ వేడుకల్లో మరో విశిష్టత ఉంది. పేద, ధనిక అనే తారతమ్య లేకుండా, కులాలకు అతీతంగా జరుపుకుంటారు. కలిసి కట్టుగా ఆడి పాడుతారు. బతుకమ్మ వేడుకలు ఆరంభంతోనే పెళ్లైన అత్తారింటికి వెళ్లిన ఆడబిడ్డలు పుట్టింటికి వస్తారు. తొమ్మిది రోజులు ఎంతో అన్యోన్యంగా పాటలు పాడుతూ కష్ట సుఖాలను మర్చిపోతారు. బతుకమ్మ వేడుకలు ఆరంభం కాగానే ఆడపడుచు లతో ఇల్లు కళకళలాడుతుంది. పండుగలన్నింటి లోనూ బతుకమ్మ ఎంతో బిన్నమైంది. అందుకే ఏడాది పొడవునా బతుకమ్మ పండుగ రాక కోసం ఆడపడుచులు ఎంతో ఆతృతతో ఎదురు చూస్తుం టారు. ఆ విధంగా తెలంగాణ లోగిలిలో ఆడపడు చుల పండుగగా, బతుకమ్మ పండుగ బతుకునిచ్చే అమ్మగా మారింది.

**సత్తు పిండి వంటలు**

మొక్కజొన్నలు, వేరుసెనగ, పెసర విత్తనాల్లో వేటినైనా దోరగా వేయించి పిండి చేస్తారు. చక్కెర, బెల్లం, తగినంత నెయ్యి కలిపి సత్తుపిండిని తయారు చేస్తారు. చివరి రోజు సాయంత్రం ఆడపడుచులు అందరూ చక్కగా ముస్తాబై బతుకమ్మలను వాకిటిలో పెడతారు. చుట్టూ పక్కల ఉన్నవారు కూడా బతుక మ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ వలయా కారంలో చేరుతారు. ఐకృత, సోదరభావం, ప్రేమను రంగరిస్తూ మానవహారంగా ఏర్పడి పాటలు పాడు తారు. అనంతరం సత్తుపిండిని లేక వాటితో తయారు చేసిన తీపి రొట్టెలను పంచుకుంటారు.

**ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు : మీనాక్షి, చిన్న చెల్మెడ మునిపల్లి మండలం**



బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ వరకే ఉండేది. కాని ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం, జాగృతి అధ్యక్షురాలు ఎంపీ కల్వకుంట్ల కవిత వలన ప్రపంచమంతా బతుకమ్మ సంబరాలు జరుగుతున్నాయి. పేదలకు చీరలు కూడా అందిస్తున్నారు.

**బతుకమ్మ కోసం ఎదురుచూస్తాం : రేణుక, పెద్ద చెల్మెడ మునిపల్లి మండలం**



ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలు మా కాలనీలో ఘనంగా జరుపుకుంటాం. అందరం కలిసి ఆడుకోవడం చాలా సంతోషంగా ఉంటది. సాయంత్రం ఎప్పుడవుతుందా బతు కమ్మ ఎప్పుడు ఆడాలా అని ఎదురు చూస్తుంటాం.

# విశ్వశాంతిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పాల్గొన్న ప్రిన్సిపాల్ ఆస్పరి మురళీధర్ రెడ్డి**

**మానవపాడు, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా. అలంపూర్ చౌరస్తాలో విశ్వశాంతి విద్యా సంస్థలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు...విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలు తయారు చేసి బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో, బతుకమ్మ వేడుక నేపథ్యంలో పండగ వాతావరణం నేలకొంది. ఈ సందర్భంగా విశ్వశాంతి విద్య సంస్థల ప్రిన్సిపాల్ ఆస్పరి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులతో బాలికలు కలిసి ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో బతుకమ్మ పాట చిత్తుచిత్తుల బొమ్మ శివుడి ముద్దుల బొమ్మ అన్న పాటకు బతుకమ్మ ఆడడం జరిగింది. విద్యార్థులకు చదువుతో పాటు మన తెలంగాణ సంస్కృతి యొక్క పండుగ గొప్పతనాన్ని తెలిసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.. విద్యార్థులు సెలవులలో దూర ప్రాంతాలకు వెళ్లకుండా బావుల దగ్గరకు, చెరువుల దగ్గరకు వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉండి నూతన టెక్నాలజీతో కొత్త వరవడి తో సమాజంలో ప్రజలకు ఉపయోగపడే రైతులకు ఉపయోగపడే సరికొత్త పద్ధతులను కనిపెట్టాలని ప్రశాంత వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఆస్పరి మంజుల, ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,మరియు పాఠశాల బృందం పాల్గొన్నారు.

